క్లుప్తంగా

రైతులకు న్యాయమైన ధర ఇప్పించండి

నిజామాబాద్అర్బన్: వడ్ల కొనుగోలు కేంద్రాలను తక్షణమే ప్రారంభించి రైతులకు న్యాయమైన ధర లభించేందుకు చర్యలు తీసుకోవాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి శుక్రవారం అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. జిల్లాలో రైతు ఉత్పత్తిదారుల సంఘాలు ఎంతో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నాయని గతంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహించారని పేర్కొన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా వడ్ల కొనుగోలు చేయడం వల్ల రైతులకు న్యాయమైన ధర లభించడంతో పాటు కడ్త కమిషన్, మధ్యవర్తుల జోక్యం వంటి సమస్యలు ఉండవన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారానే వడ్ల కొనుగోలు కేంద్రాలు నిర్వహించాలన్నారు.

పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

నిజామాబాద్అర్బన్: నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఓ స్కూల్‌పై చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ నాయకులు డీఈవో అశోక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో కైరి శశిధర్, సునీల్, నరేందర్, దుర్గా దాస్, అభినవ్ తేజ, సుశాంత్, ఇంద్రసేన, వేణు, రంజిత్, రాకేశ్, నవీన్, దినేశ్, సాయి తదితరులు పాల్గొన్నారు.

‘ఎఫెక్టివ్ రైటింగ్ స్కిల్స్‘ పై కార్యశాల



మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ రామ్మోహన్‌రెడ్డి

నిజామాబాద్అర్బన్: గిరిరాజ్ ప్రభుత్వ కళాశాలలో ఆంగ్ల విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం ‘ఎఫెక్టివ్ రైటింగ్ స్కిల్స్’అనే అంశంపై కార్యశాల నిర్వహించారు. ప్రిన్సిపాల్ రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. ఆంగ్లభాషపై పట్టు సాధిస్తే ఉపాధి అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ సందర్భంగా తెయూ ప్రొఫెసర్ కేవీ రమణాచారి, డాక్టర్ సమత, ప్రత్యేక అతిథి డాక్టర్ జాన్ సుకుమార్, డాక్టర్ శ్యామ్ కుమార్‌లు భాషానైపుణ్యాలలోని మెళకువలను వివరించారు. వైస్ ప్రిన్సిపాల్ ఎస్ రంగరత్నం,కె భరత్ రాజ్, రాజేష్, వినయ్ కుమార్, రామస్వామి, రామకృష్ణ, రాహుల్, నాగజ్యోతి, ప్రతిభ, దస్తప్ప, లావణ్య, రాజశేఖర్, నిఖిత్ ఫాతిమా, జాదవ్ వసంత్, స్థితప్రజ్ఞ, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజనం తనిఖీ



అధికారులతో మాట్లాడుతున్న తుకారాం రాథోడ్

ఇందల్వాయి: తిర్మన్‌పల్లి ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా మలేరియా అధికారి తుకారాం రాథోడ్ శుక్రవారం తనిఖీ చేశారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని నిర్వాహకులకు సూచించారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై విద్యార్థులకు వివరించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సుషాంత్ రెడ్డి, హెచ్ఈవో శంకర్, హెచ్ఎం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

మోపాల్: మండలంలోని బాడ్సిలో ఎంపీడీవో రాములు నాయక్, ఎంపీవో కిరణ్ కుమార్ చలివేంద్రాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ.. చలివేంద్రం ఏర్పాటు అభినందనీయమన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి



మాట్లాడుతున్న డీఈవో అశోక్

నిజామాబాద్ రూరల్: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పని సరి అని జిల్లా విద్యాధికారి అశోక్ అన్నారు. మండలంలోని 13వ డివిజన్ సారంగపూర్‌లో గున్న జెడ్పీ ఉన్నత పాఠశాల హెచ్ఎం పి జయలత శుక్రవారం ఉద్యోగ విరమణ పొందారు. పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి డీఈవో హాజరై మాట్లాడారు. జయలత ఉపాధ్యాయ వృత్తిలో ఎంతో మంది పిల్లలు ఉన్నత స్థాయిలో ఉన్నారని అన్నారు.

పాఠశాలకు మైక్ సెట్ వితరణ

జక్రాన్‌పల్లి: మండలంలోని పడకల్ జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన పదోతరగతి పూర్వ విద్యార్థులు రూ. 20 వేలు విలువ చేసే మైక్ సెట్‌ను పాఠశాలకు వితరణ చేశారు. అదేవిధంగా విద్యార్థులకు స్పోర్ట్స్, టీషర్టులను అందించారు. కార్యక్రమంలో హెచ్ఎం సురేందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు శ్రీనివాస్‌రెడ్డి, ఈగ సందీప్, లింగం, ఊట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లు చేపట్టాలి

- వన్‌టైం సెటిల్‌మెంట్‌తో బకాయిలు చెల్లించండి
- మూడు సొసైటీల మహాజన సభల్లో తీర్మానాలు



డిచ్‌పల్లిలో మాట్లాడుతున్న చైర్మన్ రాంచందర్‌గౌడ్

డిచ్‌పల్లి: సహకార సంఘాలకు చెల్లించాల్సిన పాత బకాయిలకు సంబంధించి అసలు మొత్తం చెల్లించి రైతులు వన్ టైం సెటిల్‌మెంట్ చేసుకోవాలని ప్రాథమిక వ్యవసాయ సహకారం సంఘాల అధ్యక్షులు సూచించారు. శుక్రవారం డిచ్‌పల్లి మండలంలోని ఖిల్లా డిచ్‌పల్లి, రాంపూర్, బర్ధిపూర్ సొసైటీల్లో చైర్మన్లు రాంచందర్‌గౌడ్, తారాచంద్ నాయక్, రామకృష్ణ అధ్యక్షతన మహాజన సభలు నిర్వహించారు. డిచ్‌పల్లి మండలంలోని నాలుగు సొసైటీల పరిధిలోని పలు గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఈ ఏడాది ఐకేపీ మహిళా సంఘాలకు కేటాయించారని, వాటిని రద్దు చేసి సొసైటీల ద్వారానే కొనుగోలు చేసేలా చూడాలని కోరుతూ మహాజన సభల్లో రైతులు ఏకగ్రీవ తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్లు మాట్లాడుతూ.. సొసైటీ పరిధిలో రూ.2లక్షల వరకు రుణమాఫీ కాని అర్హులైన రైతులకు మాఫీ వర్తింప జేయాలని తీర్మానించినట్లు తెలిపారు. రోడ్లపై ధాన్యం ఆరబెట్టే రైతులు ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు పాటించాలని, ఇందుకు గ్రామస్తుల సహకారం తీసుకోవాలని రైతులకు సూచించారు. సన్న వడ్లు పండించిన రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని సొసైటీల్లోనే విక్రయించి ప్రభుత్వం అందజేస్తున్న రూ.500 బోనస్‌ను పొందాలని రైతులకు సూచించారు. ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించాల్సిన హమాలీల ఖర్చులను రైతులకు చెల్లించాలని, ధాన్యం కొనుగోలు సాఫీగా జరగడానికి జిల్లా అధికార యంత్రాంగం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని ఏకగ్రీవ తీర్మానం చేశారు. అలాగే రైతుల కోరిక మేరకు డిచ్‌పల్లి ఖిల్లాలో ధాన్యం కొనుగోళ్ల పూర్తయ్యేవరకు మొరం టిప్పర్లు నడపకుండా చర్యలు తీసుకోవాలని తహసీల్దార్‌కు విన్నవించనున్నట్లు చైర్మన్ రాంచందర్‌గౌడ్ తెలిపారు. సంఘం ఆర్థిక లావాదేవీలు జమా, ఖర్చులు, ఆడిట్ రిపోర్ట్‌ను పరిశీలించి ఆమోదం తెలిపారు. మహాజన సభల్లో సహకార బ్యాంక్ మేనేజర్ శ్రావణి, ఫీల్డ్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్లు కుమ్మరి చిన్న గంగారాం, పొడెండ్ల స్వామి, డైరెక్టర్లు, సీఈవోలు నాగరాజు, నారాయణరెడ్డి, సిబ్బంది ఓస సాయిలు, నాగేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పంట రుణాలు సద్వినియోగం చేసుకోవాలి



బోర్గం(పి)లో మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

మోపాల్: రైతులు పంట రుణాలు, కర్షక మిత్ర రుణాలు తీసుకుని సద్వినియోగం చేసుకోవాలని డీసీసీబీ వైస్ చైర్మన్ చంద్ర శేఖర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం నగర శివారులోని బోర్గం(పి) సొసైటీలో చైర్మన్ అధ్యక్షతన మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలు తీర్మాణాలు చేశారు. నివేదికను సీఈవో కృష్ణ చదివి వినిపించారు. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం సన్నరకాలకు రూ. 500 బోనస్ చెల్లిస్తుందని, రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని సూచించారు. దళారులకు విక్రయించి మోసపోవద్దని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు సందగిరి భూంరెడ్డి, మాజీ చైర్మన్ సూర్యారెడ్డి, వైస్ చైర్మన్ జయ కృష్ణ రెడ్డి, నాయకులు, రైతులు, ఎర్రన్న, చిట్టి సాయి రెడ్డి, నారాయణ రెడ్డి, మహేందర్, శేఖర్ రెడ్డి, సాంబన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలకం



సీసీ కెమెరాలను ప్రారంభిస్తున్న సీఐ భిక్షపతి

సిరికొండ: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తాయని సీఐ భిక్షపతి, ఎస్సై ఎల్ రామ్ అన్నారు. సిరికొండ మండలం న్యావనంది గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను శుక్రవారం ప్రారంభించారు. కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని ఎస్సై అవగాహన కల్పించడంతో గ్రామస్తులు రూ. లక్ష వ్యయంతో పది సోలార్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయించారు. నేరాల నియంత్రణకు, నేరాల ఛేదనకు సీసీ కెమెరాలు ఎంతో మేలు చేస్తాయని, ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలను తప్పనిసరిగా ఏర్పాటు చేసుకోవాలని సీఐ అన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్ రిక్క ముత్తెన్న, నాయకులు మామిడికింద నరేందర్, గొల్ల జనార్దన్, నరేందర్ పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలి



సుభాష్‌నగర్: జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి కోరారు. ఈ మేరకు శుక్రవారం సీపీ సాయి చైతన్యను మర్యాద పూర్వకంగా కలిశారు. జిల్లాలో శాంతి భద్రతల పరిస్థితి, గంజాయి అక్రమ రవాణా, బీజేపీ కార్యకర్తలపై దాడులు, క్రికెట్ బెట్టింగులు, బెట్టింగ్ యాప్‌ల దుర్వినియోగంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయన వెంట నాయకులు లక్ష్మీనారాయణ, పద్మారెడ్డి, మాస్టర్ శంకర్, ఆమంద్ విజయ్ ఉన్నారు.

అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ



అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహిస్తున్న దృశ్యం

డిచ్‌పల్లి: మండలంలోని నడిపల్లి గ్రామ పంచాయతీ గాంధీనగర్ కాలనీలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు శుక్రవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. అంగన్‌వాడీ కేంద్రం నిర్మాణానికి అడిగిన వెంటనే రూ.12లక్షలు నిధులు మంజూరు చేసిన రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తాండ్ర అంజయ్య, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సుదర్శన్, వెంకటస్వామి, ఇబ్రహీం, సంతోష్, అమీర్, అంగన్‌వాడీ టీచర్ సుశీల, ఆయా రూపాలి, కాలనీ వాసులు రమేశ్, రజినీ, రాగిణి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం



సిరికొండ: మండలంలోని తూంపల్లిలో స్థానిక పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని చైర్మన్ రాములునాయక్ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు బాకారం రవి, సొసైటీ వైస్ చైర్మన్ అబ్బాస్, డైరెక్టర్లు లక్ష్మణ్, భీమన్న, రమేశ్, పోమాలు, మోజీరాం, సీఈవో దేవీలాల్, బాల్‌రాజ్‌నాయక్, రాజేశ్వర్‌గౌడ్, లక్ష్మణ్‌గౌడ్, బుచ్చన్న, శ్రీధర్, గోస్, సంతోష్, మల్లేశ్‌యాదవ్, ప్రవీణ్, కిశోర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పరిశోధనల వైపు అడుగులు



ప్రొఫెసర్లను సన్మానిస్తున్న అధ్యాపకులు

ధర్పల్లి: విద్యార్థులు పరిశోధనల వైపు అడుగులు వేసి, కొత్త విషయాలను కనిపెట్టాలని కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి సూచించారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్ ప్రైజ్ ఆధ్వర్యంలో ఇంపార్టెన్స్ ఆఫ్ రీసెర్చ్ మెథడాలజీ ఇన్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రైటింగ్ అనే అంశంపై విద్యార్థులకు డెవలప్మెంట్ ప్రోగ్రాం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హైదరాబాద్‌కు చెందిన ప్రొఫెసర్లు వై రామకృష్ణ, ఆర్ వెంకటేశ్వరరావు హాజరై విద్యార్థులకు డాటా అనాలసిస్, ప్రాజెక్టు రిపోర్ట్ ఏ విధంగా రూపొందించాలో వివరించారు. కార్యక్రమంలో అధ్యాపకులు ప్రభాకర్, రవిరాజ్, రాంచందర్, శారద గంగాధర్, సరళ తదితరులు పాల్గొన్నారు.

బార్ అధ్యక్షుడిగా సాయారెడ్డి ఏకగ్రీవం

ఖలీల్‌వాడి: నిజామాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మామిళ్ల సాయారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని ఎన్నికల అధికారులు జె వెంకటేశ్వర్, ఆర్ఎస్ఎల్ గౌడ్, ఎర్రం విఘ్నేశ్, బిట్ల రవి, మధుసూదన్ గౌడ్ తెలిపారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన అనంతరం సాయారెడ్డి ఒకరే నామినేషన్ వేయడంతో ఆయన ఎన్నికైనట్లు వారు తెలిపారు. ఉపాధ్యక్ష పదవికి సురేశ్, దిలీప్, ప్రధాన కార్యదర్శి పదవికి మాణిక్ రాజు, భాస్కర్ రెడ్డి, బాలరాజ్ నాయక్, సంయుక్త కార్యదర్శిగా యూసీరాణి, సత్యనారాయణగౌడ్‌ల నామినేషన పత్రాలు సక్రమంగా ఉన్నందున ఆమోదించినట్లు పేర్కొన్నారు. ఈ పదవులకు ఏప్రిల్ 11న ఎన్నికలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

ఆర్మీకి ఎంపికైన గన్నారం కవలలు



రామ్, లక్ష్మణ్

ఇందల్వాయి: గన్నారం గ్రామానికి చెందిన పిండి మల్లవ్వ గంగారం దంపతులకు ముగ్గురు కవలలు. ఇందులో కవలలు అయిన రామ్, లక్ష్మణ్ ఇద్దరు ఒకేసారి ఇండియన్ ఆర్మీకి ఎంపికయ్యారు. 2024 నవంబర్‌లో నిర్వహించిన సెలెక్షన్స్ ఫలితాలు గురువారం రాత్రి వెలువడటం, అందులో వీరు ఎంపిక కావడంపై వారి తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. పదో తరగతి వరకు స్థానికంగానే చదదివిన వీరు ఆర్మీలో చేరాలనే ఆశయంతో కరీంనగర్‌లోని డిఫెన్స్ అకాడమీలో చేరారు. 2023లో మొదటి ప్రయత్నంలో విఫలమైనా రెండో సారి మాత్రం విజయాన్ని సాధించారు. సికింద్రబాద్‌లోని ఆర్మీ రిక్రూట్‌మెంట్ కార్యాలయంలో రిపోర్ట్ చేయడానికి రామ్ లక్ష్మణ్‌లు శుక్రవారం వెళ్లారు.

సంక్షిప్తం

నిర్మాణ పనులకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న మాజీ ఎంపీపీలు, నాయకులు

డిచ్‌పల్లి: మండలంలోని ఘన్‌పూర్ జీపీ భవన నిర్మాణ పనులకు మాజీ ఎంపీపీలు కంచెట్టి గంగాధర్, చిన్నోల్ల నర్సయ్యలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొలసాని శ్రీనివాస్, డాక్టర్ షాదుల్లాతో కలిసి శుక్రవారం భూమి పూజ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రమేశ్, గ్రామపెద్దలు, పార్టీ నాయకులు సతీశ్‌రెడ్డి, రామకృష్ణ, భూపతి, డాక్టర్ లింబాద్రి, హరీశ్, రవి, సాయినాథ్, సాగర్, శంకర్‌గౌడ్, లాయక్ అలీ, హైమద్ అలీ, న్యాస రాజేశ్వర్, లక్ష్మి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న ఫోన్ల అందజేత

ఇందల్వాయి: పోగొట్టుకున్న సెల్‌ఫోన్ల బాధితులకు స్థానిక పీఎస్‌లో ఎస్సై మనోజ్ శుక్రవారం అందజేశారు. ఇందల్వాయి మండల పరిధిలో మిస్ అయిన, చోరీకి గురైన ఆరు సెల్ ఫోన్లను సీఈఐఆర్ టెక్నాలజీ ద్వారా రికవరీ చేసి బాధితులకి అందించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎవరైనా సెల్‌ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనా వెంటనే స్థానిక పీఎస్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. రికవరీకి కృషి చేసిన పోలీస్ సిబ్బందిని సీఐ మల్లేశ్ అభినందించారు.

సిరికొండలో..

సిరికొండ: ఫోన్ పోగొట్టుకున్న సిరికొండ మండలం తాళ్లరామడుగు గ్రామానికి చెందిన బొక్కల సుధీర్‌కు ఫోన్ అందించినట్లు ఎస్సై ఎల్ రామ్ శుక్రవారం అందించారు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ఫోన్‌ను రికవరీ చేసి బాధితుడికి అందించినట్లు ఎస్సై పేర్కొన్నారు. ఎస్సై వెంట కానిస్టేబుల్ రాకేశ్, సిబ్బంది ఉన్నారు.

ఘనంగా పడి పూజ

ధర్పల్లి: మండల కేంద్రంలోని రేణుకా ఎల్లమ్మ ఆలయంలో గౌడ సంఘం సభ్యులు శుక్రవారం అంజన్న స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. పురోహితులు, గురుస్వాముల ఆధ్వర్యంలో స్వామి వారికి అభిషేకం చేపట్టారు. అంజన్న నామస్మరణతో ఆలయ ప్రాంగణం మారుమోగింది. అనంతరం స్వాములకు భిక్షను ఏర్పాటు చేశారు.

వసంత శోభలకు పునాది ఉగాది



కవులను సన్మానిస్తున్న దయానంద్

నిజామాబాద్ రూరల్: వసంత శోభలకు పునాది ఉగాది అని ప్రముఖ కవి దారం గంగాధర్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని గీత భవనంలో శబ్ద తరంగిణి సాంస్కృతిక సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు షేర్ల దయానంద్ ఆధ్వర్యంలో తెలుగు సంవత్సరాది ఉగాది కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసంత శోభలకు పునాది ఉగాది పర్వదినమని, విశ్వానికంతటికి శుభం కలిగించడానికి వస్తున్న విశ్వావసు నామ సంవత్సరం అందరికీ మేలు చేయాలని ఆకాంక్షించారు. అనంతరం కవులు తొగర్ల సురేశ్ వసంతోత్సవమా.. జనగామ చంద్రశేఖర శర్మ బంగారు ఉగాది, బాలకవి అభిలాశ్ శర్మ స్వాగతం సుస్వాగతం.. అంటు పలువురు కవులు కవితా గానం చేశారు. కవులను నిర్వాహకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఆరెట్టి లక్ష్మీనారాయణ, పోతుర్రి లక్ష్మణ్, ఆడెపు లింబాద్రి, రాజబాబు గుప్తా, వడ్ల ప్రకాశ్, గోవర్ధన్‌గౌడ్, బాబురావు, సాయికిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌కు అన్ని మతాలు సమానమే..

రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే భూపతిరెడ్డి

డిచ్‌పల్లి: కాంగ్రెస్ పార్టీ అన్ని మతాలను సమానంగా గౌరవిస్తూ మతసామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందని రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం డిచ్‌పల్లి మండలం ఘన్‌పూర్‌లోని షాదీఖానాలో ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన రంజాన్ ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో ముస్లిములకు రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని దావత్-ఏ-ఇఫ్తార్ విందు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ముస్లిములతో కలిసి విందు ఆరగించారు. కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, ఆర్డీవో రాజేంద్రకుమార్, ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, టీపీసీసీ డెలిగేట్ బాడ్సి శేఖర్ గౌడ్, తహసీల్దార్ ప్రభాకర్, ఆర్ఐ సంతోష్, నాయకులు డాక్టర్ షాదుల్లా, కంచెట్టి గంగాధర్, పొలసాని శ్రీనివాస్, సొసైటీ చైర్మన్లు రాంచందర్‌గౌడ్, తారాచంద్ నాయక్, ఇబ్రహీం, డాక్టర్ జహుర్, మజీద్ కమిటీ సభ్యులు, ముస్లిములు పాల్గొన్నారు.

బంజారా భాషకు గుర్తింపు వచ్చింది



జిల్లా కేంద్రంలో క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు



ఇందల్వాయిలో..

నిజామాబాద్‌సిటీ: గోర్‌బోలి భాషను రాజ్యాంగంలో 8వ షెడ్యూల్లో చేర్చడంపై బంజారాభాషకు గుర్తింపు వచ్చిందని జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షుడు కెతావత్ యాదగిరి అన్నారు. శుక్రవారం నగరంలోని కాంగ్రెస్ భవన్‌లో నాయకులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం యాదగిరి మాట్లాడుతూ.. అసెంబ్లీలో బంజారాలు మాట్లాడుకునే గోర్‌బోలి భాషకు గుర్తింపు ఇచ్చిందుకు రాష్ట్రంలోని బంజారాలు కాంగ్రెస్ పార్టీకి రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో ఐడీసీఎంఎస్ చైర్మన్ తారాచంద్, మాజీ కార్పొరేటర్ చాంగుబాయి, సుభాష్ జాదవ్, మంక్య నాయక్, బాల్‌రాజ్, చందర్ నాయక్, పీర్ సింగ్ నాయక్, వెంకట్రామ్ నాయక్,సూర్య,సుధాకర్ పాల్గొన్నారు.

ఇందల్వాయిలో..

ఇందల్వాయి: గోర్‌బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చి భాషగా గుర్తించాలని తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మాణం చేయడంపై ఇందల్వాయి మండల గిరిజన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే భూపతిరెడ్డి చిత్రపటాలకు శుక్రవారం క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు తుకారాం నాయక్, రాజునాయక్, మోతీలాల్ నాయక్ పాల్గొన్నారు.

జక్రాన్‌పల్లిలో..

జక్రాన్‌పల్లి: లంబాడాల వాడుక భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని కోరుతూ ప్రభుత్వం అసెంబ్లీలో తీర్మానించడంపై జిల్లా లంబాడ హక్కుల పోరాట సమితి సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం జక్రాన్‌పల్లిలో ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్యానాయక్ చిత్రపటానికి సభ్యులు క్షీరాభిషేకం చేశారు. లంబాడ భాషను రాజ్యాంగంలో చేర్చి గుర్తింపు తీసుకురావడానికి కృషి చేసిన బెల్లయ్యానాయక్, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు చౌహాన్ మూడ్ మోహన్‌నాయక్, అడ్వకేట్ చిన్యానాయక్, రవీందర్‌నాయక్, సుధాకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.



జక్రాన్‌పల్లిలో మాట్లాడుతున్న నాయకులు

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సలహాలు ఇవ్వండి



నిజామాబాద్‌అర్బన్: బాసర ట్రిపుల్ ఐటీ వైస్ చాన్స్‌లర్ గోవర్ధన్‌ను శుక్రవారం ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు కేశపురం రమేశ్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం చేస్తున్న కార్యక్రమాలు, పనుల వివరాలను వివరించారు. ప్రభుత్వ బడుల్లో మెరుగైన విద్య అందించేందుకు ట్రిపుల్ ఐటీ వైస్ చాన్స్‌లర్‌తో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

పిల్లలకు మంచి అలవాట్లు నేర్పాలి



ధర్పల్లి: తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్ననాటి నుంచే మంచి అలవాట్లను నేర్పించాలని జిల్లా సత్యసాయి సంస్థ బాలవికాస్ ఇన్‌చార్జి డాక్టర్ మంజుల అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ధర్పల్లి సత్యసాయి సమితి ఆధ్వర్యంలో బాలవికాస్ పేరెంట్స్ కమిటీ మీటింగ్ నిర్వహించారు. కార్యక్రమానికి ఆమె హాజరై మాట్లాడారు. పాఠశాలల సెలవు దినాల్లో చిన్నపిల్లలను తల్లిదండ్రులు బాలవికాస్ కేంద్రానికి పంపాలని సూచించారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	91,400	వెండి(కిలో)	1,05,000
22 క్యారెట్స్	83,360	- నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సడ్	140
		లైవ్	90
స్కిన్‌లెస్	160	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	12	గాజరుగడ్డ	30	50
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	40	60
జీరకాయ	50	70	దోసకాయ	30	50
దొండకాయ	30	60	ఆలుగడ్డ	20	40
బీర్నిసుకాయ	30	50	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	15	30
వంకాయ	10	20	బీట్‌రూట్	20	40
పాలకూర	20	40	కరివేపాకు	70	120
మెంతికూర	30	50	చామగడ్డ	50	70
కొత్తిమీర	20	40	గోరుచిక్కుడు	40	60
పుదీనా	30	50	చిక్కుడుకాయ	60	80
క్యాప్సికం	35	60			

- సుభాష్‌నగర్

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

- స్క్రీన్-1 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.45, 1.20, 4.20, 7.20, 10.20
- స్క్రీన్-2 వీర ధీర శూరన్(తెలుగు)-10.50, 7.40
- రాబిన్‌హుడ్(తెలుగు)-1.40
- ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-4.20, 10.30
- స్క్రీన్-3 వీర ధీర శూరన్(తెలుగు)-1.30
- రాబిన్‌హుడ్(తెలుగు)-4.30, 7.30, 10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

- స్క్రీన్-1 రాబిన్‌హుడ్(తెలుగు)-10.10, 1.20, 4.30, 7.40, 10.50
- స్క్రీన్-2 ఎల్-2 ఎంపురాన్(తెలుగు)-10.10
- కోర్ట్(తెలుగు)-1.45
- స్క్రీన్-3 వీర ధీర శూరన్-పార్ట్-2 -10.05, 4.10, 7.30, 10.50
- మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-1.25
- స్క్రీన్-4 మ్యాడ్ స్క్వేర్(తెలుగు)-10.00
- ఎల్-2 ఎంపురాన్ -12.45, 7.25, 11.00
- కోర్ట్(తెలుగు)-4.20

లలితామహల్ కోర్ట్, దేవి రాబిన్‌హుడ్

నటరాజ్ షణ్ముఖ, విజయ్ మ్యాడ్ స్క్వేర్